
బూటకపు హామీల్లో బాబు సూపర్



మంగళగిరి/తాడికొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ముందు 'బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ' అంటూ ఊదరగొట్టారు. ఆయనతోపాటు కూటమి నాయకులు పవన్ కళ్యాణ్, లోకేష్‌లు సూపర్ సిక్స్ పేరిట హామీలు అమలు చేస్తామని జోరుగా ప్రచారం నిర్వహించారు. తీరా ఎన్నికల్లో గెలిచిన కూటమి ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కేలా వ్యవహరిస్తోందన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ అమలు చేయాలంటే భయమేస్తోందని వ్యాఖ్యానించారు. అదే పంథాలో మంత్రి నారా లోకేష్ కూడా తల్లికి వందనం అమలు చేయాలంటే మరో సంవత్సరం పడుతుందని పేర్కొన్నారు. ఇంకా వివరాలు సేకరించాల్సి ఉందని చెప్పడంతో పాఠశాలలకు వెళ్లే పిల్లల తల్లుల్లో ఆందోళన నెలకొంది. ఇదే బాటలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా అసెంబ్లీ సాక్షిగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇప్పట్లో ఇవ్వలేమన్నట్లుగా వ్యాఖ్యానించడంతో మహిళలు కంగుతిన్నారు. ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు సూపర్ సిక్స్ గురించి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఇప్పుడు మాత్రం మౌనంగా ఉంటున్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చెప్పినవి చెప్పినట్టుగా పథకాలు అమలు చేసింది. కచ్చితంగా సమయానికి లబ్ధిదారులకు అందేలా ఏర్పాట్లు చేసింది. అన్నివర్గాలకు అండగా నిలిచింది. ఇకనైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు సూపర్ సిక్స్ హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సూపర్ సిక్స్ హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ప్రజల డిమాండ్




ప్రతి మహిళకు నెలకు రూ.1,500

నియోజకవర్గాలవారీగా లబ్ధిదారులు	
మంగళగిరి	1,05,000
తాడికొండ	87,285
నెలకు ఇవ్వాల్సిన సాయం రూ. 28.84 కోట్లు	

జగన్ పాలనలో ఒక్కో ఏడాదికి రైతులకు అందిన సాయం

పథకం	నియోజకవర్గం	లబ్ధి (రూ.కోట్లలో)
రైతు భరోసా	మంగళగిరి	33.75
	తాడికొండ	14.68



టీడీపీ పాలనలో ఒక్కో ఏడాదికి రైతులకు అందాల్సిన సాయం

నియోజకవర్గాలవారీగా లబ్ధిదారులు	
మంగళగిరి	25,000
తాడికొండ	10,879
ఇవ్వాల్సిన సాయం	రూ. 71.75 కోట్లు

జగన్ పాలనలో ఒక్కో ఏడాదికి తల్లికి అందిన సాయం

పథకం	నియోజకవర్గం	లబ్ధి (రూ.కోట్లలో)
అమ్మ ఒడి	మంగళగిరి	33.00
	తాడికొండ	22.23



టీడీపీ పాలనలో ఒక్కో ఏడాదికి తల్లికి అందాల్సిన సాయం

నియోజకవర్గాలవారీగా లబ్ధిదారులు	
మంగళగిరి	42,119
తాడికొండ	29,648
ఇవ్వాల్సిన సాయం	రూ. 107.65 కోట్లు



యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి

నియోజకవర్గాలవారీగా లబ్ధిదారులు	
మంగళగిరి	70,000
తాడికొండ	60,000
నెలకు ఇవ్వాల్సిన సాయం రూ. 39.00 కోట్లు	

పెట్టుబడి అందించి ఆదుకోవాలి



గత ప్రభుత్వ హయాంలో రైతులకు మే నెలలో కేంద్ర సాయంతోపాటే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్టుబడి సాయం కింద నేరుగా ఖాతాల్లోకి నగదు వేసి ఆదుకునేది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.20 వేల సాయం ఇవ్వాలి. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు. వెంటనే ఎన్నికల హామీని నెరవేర్చాలి.

– పరుచూరి నారాయణ, రైతు, పాములపాడు

నిరుద్యోగ భృతి ఇవ్వాలి



20 లక్షల ఉద్యోగాలు లేదంటే నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు ఇస్తామని ఆశ చూపిన కూటమి ప్రభుత్వం ఆ హామీ అమలుపై ఇప్పటివరకు మాట్లాడటం లేదు. నమ్మి ఓట్లేసిన నిరుద్యోగులను ఇకనైనా ఆదుకోవాలి. చిత్తశుద్ధితో హామీ నెరవేర్చి యువతకు భరోసాగా నిలవాల్సిన అవసరం ఉంది. హామీ నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

– దాసరి రాజు, లాం

విద్యార్థులకు సాయం చేయాలి



తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. చంద్రబాబు, లోకేష్‌ల మాటలు చూస్తే ఇంటికి ఒక్క విద్యార్థికే అని అర్థం అవుతోంది. అదీ కాక వచ్చే ఏడాది నుంచి ఇస్తామని చెప్పి మోసం చేశారు. హామీలు అమలు చేయకుంటే చంద్రబాబును ఇంటికి పంపేందుకు పేదలంతా సిద్ధంగా ఉంటారు.

– కూరపాటి జ్యోతి, ఆత్మకూరు

తల్లికి వందనం ఊసేది...



ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తల్లికి వందనం పేరిట ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నా, అందరికీ రూ.15వేలు ఇస్తామని ప్రకటించారు. నాకు ఒక పాప, బాబు. ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్నారు. స్కూల్స్ ప్రారంభమై నాలుగు నెలలు కావస్తోంది. ప్రభుత్వం తల్లికి వందనం నగదు విడుదల చేస్తే.. ఇద్దరి పిల్లలకు ఫీజులు చెల్లించుకునే వెసులుబాటు కలుగుతుంది.

– రోజా, తెనాలి

కొండవీటి వాగు ముంపు బాధితులను ఆదుకోవాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్



సచివాలయంలో వినతిపత్రం అందజేస్తున్న అజయ్ కుమార్, రైతు సంఘం నాయకులు

తాడికొండ: కొండవీటి వాగు ముంపు బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ కోరారు. తాడికొండ మండలం మోతడక, నిడుముక్కల, పొన్నెకల్లు గ్రామ సచివాలయాల్లో ఆయన వినతిపత్రాలు అందజేసి రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 30–31 తేదీల్లో కురిసి భారీ వర్షాల వలన కొండవీటి వాగు పొంగి గ్రామాల్లో పూర్తిగా పంటలు దెబ్బతిన్నాయన్నారు. వాగు ముంపు కారణంగా తాడికొండ మండలంలో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఈ పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పత్తికి రూ.40 వేలు, అపరాల పంటలకు రూ.20 వేలు పరిహారం అందజేయాలన్నారు. బ్యాంకుల్లో రుణాలనను మాఫీ చేసి మరల తిరిగి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారాఉ. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు రైతులకు అందజేయడంతో పాటు తిరిగి బ్యాంకు రుణాలు వెంటనే అందించి సాయం చేయాలన్నారు. రైతులకు అన్యాయం చేసే విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే జీవో నెంబర్ 22ను వెంటనే రద్దు చేయాలన్నారు. అనాదిగా కొండవీటి వాగు ముంపునకు గురవుతున్న రైతులకు న్యాయం చేసేందుకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పంట కాలువలు, వాగుల్లో పేరుకుపోయిన తూటికాడ, గుర్రపు డెక్క, మురుగు మేటలను శుభ్రం చేసి వరద నీరు పారుదల వ్యవస్థను ప్రక్షాళన చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు చింతల భాస్కరరావు, అంజిరెడ్డి, బి భద్రయ్య, జోషి, వెంకట్రావు, శ్రీను పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి..

తాడేపల్లిరూరల్: గత నెలలో కురిసిన అధిక వర్షాల కారణంగా పంట నీట మునిగి దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం దుగ్గిరాల గ్రామ సచివాలయ కార్యదర్శి శరత్‌కు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 30,31 తేదీల్లో కురిసిన అధిక వర్షాల కారణంగా దుగ్గిరాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో సుమారు 2600 ఎకరాలు వరి పంట దెబ్బతిందని, వాణిజ్య పంటలు 200 ఎకరాలు వరకు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని, పంట దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా విత్తనాలు అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశామని తెలిపారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగమల్లేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి వై.బ్రహ్మేశ్వరరావు, వి.శేషగిరి, కె.అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో 'ఫ్యూచర్ స్కిల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'



టి.జి.సీతారాం, నితిన్ కపూర్‌ల నుంచి ఒప్పంద పత్రాలను అందుకుంటున్న వీసీ డాక్టర్ జి.పార్థసారధి వర్మ

తాడేపల్లిరూరల్: సాంకేతిక విద్యలో గణనీయమైన పురోగతిని సాధించిన కేఎల్‌యూలో ఫ్యూచర్ స్కిల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపిస్తున్నట్లు కేఎల్‌యూ వీసీ డాక్టర్ జి.పార్థసారధి వర్మ అన్నారు. బుధవారం తాడేపల్లి రూరల్‌పరిధిలోని వడ్డేశ్వరంలోని యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీలోని హయ్యత్ రీజెన్సీ హోటల్‌లో జరిగిన సదస్సులో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ప్రముఖ గ్లోబల్ పారిశ్రామికవేత్తల సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలో ఉన్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఫ్యూచర్ స్కిల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నాలుగు దశాబ్దాలుగా ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, కామర్స్, సైన్సెస్ వంటి విభిన్న రంగాల్లో యూజీ, పీజీ కోర్సులతోపాటు డాక్టోరల్ స్థాయిలో విస్తృతమైన కోర్సులను అందిస్తున్న తమ యూనివర్శిటీ ఈ సహకారం వలన సాంప్రదాయ మౌలిక సదుపాయాలను అధిగమించిందన్నారు. ఫ్యూచర్ స్కిల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఏఎండీ జిలినిక్స్ వంటి 11 రకాల విభిన్న కేంద్రాలున్నాయని, ఈ కేంద్రాలు ప్రతి సెమిస్టర్‌కు 6000 మంది విద్యార్థులకు భవిష్యత్తు నైపుణ్యాలపైన, ప్రత్యక్షంగా ప్రాజెక్టులతో పాటు గ్లోబల్ సర్టిఫికేషన్‌లు, ఇంటర్న్‌షిప్‌లతో శిక్షణ ఇస్తాయని అన్నారు. విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా ఉపాధి పొందేలా చేస్తాయని వివరించారు. అవగాహన ఒప్పందాల పైన సంతకాల కార్యక్రమంలో ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి.సీతారాం, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు నితిన్ కపూర్, కేంబ్రిడ్జి యూనివర్శిటీ సీఈఓ పీటర్ ఫిలిప్స్, అథ్నోటెక్ సీఈఓ కిరణ్ రాజన్న, కేఎల్‌యూ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ, స్కిల్ డెవలప్‌మెంట్ స్టూడెంట్ ప్రోగ్రెషన్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బాలలపై జరుగుతున్న వేధింపులు, వివక్ష అరికట్టాలి

ఫిరంగిపురం ఐసీడీఎస్ సీడీపీఓ పీపీజీ ప్రసూన



మాట్లాడుతున్న ప్రసూన

దామరపల్లి(తాడికొండ): బాలలపై జరుగుతున్న శారీరక, మానసిక, లైంగిక హింస, వేధింపులు, వివక్షను అరికట్టాలని ఫిరంగిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ పీపీజీ ప్రసూన అన్నారు. తాడికొండ మండలం దామరపల్లి గార్మ్‌లో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాప్ ఆధ్వర్యంలో బాలలపై వేధింపులు నివారణ – బాలలను స్వేచ్ఛగా చదువుకోనివ్వడం అనే అంశంపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలల శరీరానికి హాని కలిగించే విధంగా చేయడం, హింసకు గురిచేయడం, బాలల మనసును బాధించే విధంగా హింసించడం, లైంగిక నేరాలకు కఠిన శిక్షలు ఉన్నాయన్నారు. బాలల రక్షణ చట్టం 2012 ప్రకారం కఠిన కారాగార శిక్ష పడే అవకాశం ఉన్నందున బాలల హక్కులపై వారికి అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు ముందుకు రావాలని సూచించారు. యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ జిల్లా కో–ఆర్డినేటర్ కె.సమీర్ కుమార్ మాట్లాడుతూ బాలల పట్ల ఎవరైనా హేళనగా మాట్లాడటం, ఒత్తిడి చేయడం వంటివి పాల్పడితే తల్లిదండ్రులు, లేదా ఇతరులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్ నల్లిబోయిన సరస్వతి, హెచ్‌ఎం నాగ మల్లేశ్వరరావు, క్రాప్ జిల్లా కో–ఆర్డినేటర్ జి.వెంకట్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాల పెంపుదలకు కృషి చేయాలి

రాయపూడి(తాడికొండ): చిన్నారులకు చదువుతో పాటు జీవన నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేస్తే వారు ఉన్నతంగా ఎదిగి జీవితంలో స్థిరపడతారని చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు కమ్యూనిటీ ఆర్గనైజర్ అత్తోట పోతురాజు అన్నారు బుధవారం తుళ్ళూరు మండలం రాయపూడి జడ్పీ హైస్కూల్‌లో గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సేవాసంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్‌లో భాగంగా కెరీర్ గైడెన్స్, లైఫ్ స్కిల్స్ అనే అంశంపై నిర్వహించిన అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి ఆధునిక సమాజంలో విద్యా వ్యవస్థ కేవలం చదువుపైనే ఫోకస్ చేస్తుందని, చదువుతో పాటు జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను చిన్నారులు ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంగళగిరి కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎస్.నాగమణి, హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు, బి.విజయలక్ష్మి, లీగల్ సెల్ జె.ఇశ్రాయేల్ పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

మంగళగిరి: చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ మంగళగిరి అడిషనల్ జూనియర్ సివిలి జడ్జి బుధవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే.. మంగళగిరికి చెందిన పాండురంగ విఠల్ స్థానికంగా వుండే శాంబ్రాపు కోటయ్య వద్ద కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.2లక్షలు అప్పుగా తీసుకుని ప్రోనోటు రాసి చెక్కు ఇచ్చాడు. నిర్ణీత సమయానికి బ్యాంకులో చెక్కు జమ చేయగా నగదు లేకపోవడంలో రిటర్న్ అయింది. దీంతో కోటయ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కోర్టులో దావా వేశాడు. వాదోపవాదాల అనంతరం మంగళగిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బుధవారం పాండురంగ విఠల్‌కు ఏడాది జైలు శిక్ష విధించడంతో పాటు ఫిర్యాదుదారుడికి రూ 5.50లక్షలు కాంపన్‌సేషన్ చెల్లించాలని తీర్పు వెలువరించారు.

తెనాలిలో ముగిసిన పవిత్రోత్సవాలు

తెనాలి: పట్టణంలోని శ్రీసువర్చలాసమేత శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో గత మూడురోజులుగా జరిగిన వార్షిక పవిత్రోత్సవాలు, తిరుప్పావడ సేవా కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. చివరిరోజు విశేష పూజలు, సుదర్శనహోమం, పూర్ణాహుతి, పవిత్ర విసర్జన, తిరుప్పావడ సేవలను ఆలయ వంశపారంపర్య అర్చకుడు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి నేతృత్వంలో వైఖానస ఆగమ పండితులు వేదాంతం నాగమారుతి, నారాయణం గోవర్ధన లక్ష్మీరఘురామ్‌లు ఆగమోక్తమంగా జరిపారు. ఆలయ ప్రాంగణంలో సుదర్శన చక్ర ఆకృతిలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హోమగుండంలో సుదర్శన హోమాన్ని నిర్వహించారు. అనంతరం 108 కిలోల పులిహోరను స్వామి ఎదుట రాశి పోసి వివిధ రకాల పండ్లు, డ్రైఫ్రూట్స్‌తో బాలరాముని ఆకారంతో తీర్చిదిద్దారు. విశేష అర్చనాది కైంకర్యాలను జరిపారు. అర్చకులు, పండితులు చతుర్వేద పారాయణ నిర్వహించి స్వామికి నివేదన చేశారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాన్ని వితరణ గావించారు. పవిత్రోత్సవాల విశిష్టతను భక్తులకు వివరించారు. గత మూడు సంవత్సరాల నుండి ప్రతి ఏటా భాద్రపద మాసంలో ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సంవత్సరంలో ఒకసారి మాత్రమే జరిగే పవిత్ర ఉత్సవాలు, తిరుప్పావడ సేవలో భక్తులు విశేషంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. ఆలయ ఈవో అవుతు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులుగా ఆలయంలో పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయన్నారు.

జాతీయస్థాయి కేరళ ఎన్‌సీసీ ట్రెక్కింగ్ క్యాంప్‌కు తెనాలి విద్యార్థిని



నాగహారికను అభినందించిన ఉపాధ్యాయులు

తెనాలి: కేరళలోని ఇడుక్కి జిల్లా కులమావులో ఈనెల 10–17 తేదీల్లో జరిగిన ఆలిండియా ఎన్‌సీసీ ట్రెక్కింగ్ ఎక్స్పెడిషన్ , కేరళ ట్రెక్–1 జాతీయస్థాయి క్యాంపుకు స్థానిక రావి సాంబయ్య మున్సిపల్ బాలుర హైస్కూల్ విద్యార్థిని హాజరైంది. అక్కడ తొమ్మిదో తరగతి చదువుతున్న ఎన్‌సీసీ విద్యార్థిని బత్తిని నాగహారిక విజయవంతంగా క్యాంపును పూర్తి చేసుకున్నట్టు హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని షేక్ మౌలాబీ వెల్లడించారు. క్యాంపులో కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, అండమాన్ నికోబార్, గోవా, లక్షదీప్ నుంచి ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారని తెలిపారు. ఇలాంటి జాతీయస్థాయి క్యాంపులతో ఎన్‌సీసీ విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ప్రకృతిపై అభిమానం, జాతీయ భావం, పట్టుదల, క్రమశిక్షణ, సోదరభావం అలవడతాయని ఎన్‌సీసీ అధికారి పరిశా సర్దార్ అన్నారు. క్యాంప్ సర్టిఫికెట్‌తో పాటు అక్కడ సాంస్కృతిక కార్యక్రమల్లో పాల్గొన్నందుకు ప్రశంసాపత్రాన్ని అందుకున్న నాగహారికను బుధవారం హైస్కూలులో ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు చిలక సుందరరావు, విష్ణుమొలకల నాగేశ్వరరావు, చక్రవర్తి, సలీం బాజీ బాబు , శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో జాబ్‌మేళా

55 మందికి ఉపాధి అవకాశం



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న చిన్నవెంకటేశ్వర్లు

తెనాలి: స్థానిక జగ్గడిగుంటపాలెంలోని ప్రభుత్వ ఐటీఐలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించారు. దివీస్ లేబరేటరీస్, ఈక్విక్ డైస్ అండ్ మోల్డ్ ఇంజినీర్లు, టాటా స్టైవ్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించారు. హాజరైన 55 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించినట్టు ఐటీఐ జిల్లా కన్వీనర్/ ప్రిన్సిపాల్ రావి చిన్నవెంకటేశ్వర్లు తెలియజేశారు.

క్లుప్తంగా

రూ.1.76 లక్షలు పలికిన గణేష్ లడ్డూ



మంగళగిరి: పట్టణంలోని కొత్తపేటలో గణపతి మహోత్సవాలు తొమ్మిది రోజుల పాటు వైభవంగా కొనసాగాయి. మంగళవారం గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా లడ్డూ వేలం నిర్వహించారు. లడ్డూను ప్రముఖ బిల్డర్ నేరెళ్ల మురళి రూ.1.76లక్షలకు పాడగా, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మురళిని అభినందించిన లడ్డూ అందజేశారు.

అసత్య ప్రచారం తగదు



తాడేపల్లిరూరల్: వివాదాస్పద వక్ఫ్ బిల్లును కేంద్రం జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి పంపిన విషయం విధితమే అని, అభిప్రాయాలను తెలపాలని ప్రజలను కోరుతూ జేపీసీ ఇచ్చిన పత్రిక ప్రకటనకు ప్రజలు స్పందించలేదని, కేవలం 84 లక్షల మెయిల్స్ మాత్రమే వచ్చాయని, కొందరు వివిధ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ మైనార్టీ జిల్లా విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. బుధవారం దుగ్గిరాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లింలు పెద్దఎత్తున మెయిల్స్ పంపించారని అన్నారు. తమకు వచ్చిన మెయిల్స్ సంఖ్యపై ఇప్పటి వరకు జేపీసీ ఎలాంటి డేటాను ఎవరికీ వెల్లడి చేయలేదని అన్నారు. ప్రజల్లో గందరగోళాన్ని వ్యాప్తి చేయడం సరికాదన్నారు. ఈ విషయాన్ని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కూడా స్పష్టం చేసిందన్నారు. ముస్లింలు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

వరద బాధితులకు అంగన్‌వాడీల ఆపన్నహస్తం



మేడికొండూరు: విజయవాడ వరద బాధితులకు మేము సైతం అంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు ముందుకు వచ్చారు. ఫిరంగిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం సీడీపీఓ ప్రసూన ఆధ్వర్యంలో రూ1.20 లక్షలు సేకరించారు. నిత్యావసర సరుకులను విజయవాడలోని వాంబే నగర్ కాలనీలో 200 కుటుంబాలకు పంపిణీ చేశారు. చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు సేవా దృక్పథంతో ముందుకు రావడంపై పలువురు అభినందించారు.

ఉపాధ్యాయులకు బోధనాంశాలపై శిక్షణ



ఫిరంగిపురం: మండలంలోని పలుపాఠశాలల ఉపాధ్యాయులకు బోధనాంశాలపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించినట్లు ఎంఈఓ మహబూబ్ సుభానీ తెలిపారు. అల్లం వారిపాలెం గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ సబ్జెక్ట్, ఎస్‌జీటీలకు కాంప్లెక్స్ పరంగా వేర్వేరుగా పలు అంశాలపై శిక్షణ నిర్వహించామన్నారు. అదేవిధంగా అమీనాబాద్‌లోని జెడ్పీహెచ్‌ఎస్, ఉర్దూ పాఠశాలలో సోషల్, కాంప్లెక్స్ నిర్వహించినట్లు తెలిపారు. తరగతులకు 76 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారన్నారు.

ప్రపంచ వెదురు దినోత్సవం



తెనాలి: స్థానిక గెయిటీ థియేటర్ సమీపంలో నివసిస్తున్న మేదర సంఘీయులు బుధవారం ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వెదురుతో తయారుచేసిన చాటలు, గంపలు, విసన కర్రలులను ఒకచోట ఉంచి కుల గురువైన కేతేశ్వరస్వామికి పూలమాల వేసి, కొబ్బరికాయలు కొట్టారు. తమ భక్తి ప్రపత్తులను, తమవృత్తిని గౌరవించుకున్నారు. మేదర సంఘం అధ్యక్షుడు బొరిగె నాగమోహన్, కార్యదర్శి కనికరం రాంబాబు, గౌరవ అధ్యక్షుడు కోడె నాగేశ్వరరావు, కోడె పార్వతి, వీరస్తు రంగారావు, సిరిగిరి కృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

120 మందికి ఉచిత వైద్యపరీక్షలు

కర్లపాలెం: తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని ఖాజీపాలెం ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ ప్రమీల తెలిపారు. బుధవారం కర్లపాలెం సత్యసాయి గ్రామీణ సేవా సమితిలో ప్రముఖ సమాజ సేవకులు ఆలపాటి రమణారావు సహకారంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు.